Regd. No H/NL 18

ఏడుప్రతి 40 పైసలు

శుక్రవారం 21-2-75

డైబిటాల్

తిమ్మాతమం. మధుమేహ వ్యాధికి ఇందు ఫలితము, మూత్రము, అతి కము, మొం చేయుచున్నది. అనుభవ కీక్వాద్యాదిపూర్తి నివారణగుచున్నది పత్యంలేదు 10 రో. రు 10-50.

పి. యస్. ఫార్మా,

రాయాజీవీధి — నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 8

పవర్ కెపాసిటర్సు

'సాత్విక్'-పెట్రోల్ సెన్సర్, 'ఆటోమేటిక్' ఆటోమాటిక్ హెడ్ లైటు డిప్పర్, సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్స్, ఓవర్లోడ్ రిలేలు, వైండింగ్ వైర్సు, మరియు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు మాకడ కలవు.

పెబర్ ఎలక్ట్రిక్ ప్రై. లి.

కన్సల్టింగ్ ఇంజనీర్సు

జిల్లా కోర్టు ఎదుట — నెల్లూరు-3.

మంత్రులు సాగి - భాట్టం సిగపట్లు!

ముఠారాజకీయాలు సర్దుబాటుచేయకుంటే ముసలం తప్పదు!

జాతీయస్థాయిని ప్రతిబింబించే రాష్ట్రరాజకీయాలు. అసలే ముఖ్యమంత్రికి బ్రహ్మానందరెడ్డి, పి.వి. అనుచరవర్గాలు పార్టీలో పానకంలో పుడకలు అయ్యాయి. అవసరం వచ్చినప్పుడు ఆ పుడకలను ప్రక్కకునెట్టి పానకం సేవించడం తప్పనిసరి అయింది. ఆయన చేస్తానన్నపని ఎందుకు చేయడం లేదని అడగడం యీ అసమ్మతీయులకు అలవాటయింది. గతవారంలో ఒక శుక్రవారం పార్టీమీటింగు జరపలేదని పత్రికలకు యీవర్గం ఒక ప్రకటన ఇచ్చింది. కాంగ్రెసు పార్టీసభ్యుల హక్కులు యీ

మా హైదరాబాదు విలేఖరి

నాడు వీరికి గుర్తురావడం మంచిదేగాని పార్టీలో జరగాల్సిన వ్యవహారాలు రచ్చకు తీసుకొనిరావడం మాత్రం బాధ్యతారహితం.

అందరూ కాంగ్రెసువారేకాని 'వెంగళ్రావు నాయకత్వానికి వ్యతిరేకులే' వారిని వేరుచేసింది. పోనీ అనుకూలురయిన ఏకమనస్కులు ఐక్యకంఠంగా వున్నారా అంటే అదీ సున్నా. ఏ జిల్లాకు ఆ జిల్లాలో ముఠాతగాదాలు. పైన ముఖ్యమంత్రితో రాజీయే; శాసనసభల్లో కాంగ్రెసువారే; తమతమ ప్రాంతాల్లోమాత్రం ఎవరి సొమ్ము వారిదే!

ఎంత సమానదృష్టి, సమ్యక్‌దృష్టితో పరిపాలన చేదామనే ఆవేదన ముఖ్యమంత్రికున్నా ప్రయోజనం ఏమిటి? నాగార్జున సాగర్ కాంగ్రెస్ క్యాంపులో విశాఖ మంత్రులు భాట్టం శ్రీరామమూర్తి, సాగి సూర్యనారాయణరాజు తమజిల్లా రాజకీయాలు రచ్చకెక్కించారుకదా! మొదట భాట్టం ప్రయాణం చేయకుండా ప్రయాణభత్యం పుచ్చుకున్నాడని సాగి ఆరోపణతో,అంతవరకునివురుగప్పియున్న నిప్పురాజుకుంది. అసలురాజుల ప్రాబల్యం గలవిశాఖజిల్లాలో ఇంకొక కులప్రాతిపదిక నాయకత్వం పెరగకూడదనే మూలసిద్ధాంతంపై విశాఖ రాజకీయాలు పెరిగాయి. అయినా బ్రహ్మానందరెడ్డి ప్రముఖపు పార్లమెంటుసభ్యుడు అప్పలనాయుడిని మంత్రిని చేసి యీ సిద్ధాంతానికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చాడు.

మరి సాగి జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నరోజులలో తీవ్ర వొకదానిని అప్పు డబ్బు జమకట్టకుండా కైంకర్యం చేశాడని భాట్టం అనుచరవర్గం ప్రత్యారోపణ చేశారు ప్రదేశ్ కాంగ్రెసుకు. దానిపై దేవాదాయాల మంత్రికి కోపం సహజంగా వచ్చింది. తన ఆరోపణపై విచారణ జరిపించలేదు గనక మంత్రిత్వానికి రాజీనామా ఇస్తున్నామన్నారు.

జిల్లా ముఠారాజకీయాలు ముఖ్యమంత్రి సాధించదలచుకుంటున్న రాజకీయ సుస్థిరతకు ఎటువంటి ప్రతిబంధకాలో తెలుసుకోవడానికి ఇది మచ్చుతునక. ఇద్దరూ యీనాడు వెంగళ్రావు, ప్రధాని ఇందిరను నాయకులుగా అంగీకరించినవారే. జిల్లాలో పెత్తనాలపైనే రభస!

ముఖ్యమంత్రికి సన్నిహితవర్గాలు అసలు సాగి రాజీనామాచేయ లేదన్నా, దానిని వెంగళ్రావు దిండిపాటేశారు. పరస్పరంగా చేసుకుంటున్న అభియోగాలను విచారించమని ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షునికి [illegible] ఇచ్చారు.

ఈలోగా మరొక దుమారం రేగింది. సాంఘిక సంక్షేమ మంత్రిగా విశాఖజిల్లా పరిషత్తు పొందిన సంక్షేమ నిధులు పరిమితిమేరకు (14 లక్షలు) ఖర్చుచేయలేదు, ఇది సహించేదికాదని భాట్టం ఒక వివాదం లేవనెత్తాడు. దానిలో నిజానిజాలు పరిశీలించ నక్కరలేదు. ఆదిలో అన్ని జిల్లా పరిషత్తులు సంక్షేమ నిధులను ఏవేవో ఇతర కార్యక్రమాలకు వినియోగించినవే. కానీ ఇటీవల వీటి వినియోగానికి ప్రభుత్వం పట్టుపట్టింది.


మరి విశాఖజిల్లా పరిషత్తు అధ్యక్షుడు మంత్రి సాగికి సోదరుడు-సాగి సీతారామరాజు. ఫిర్యాదుచేసింది భాట్టం అయేసరికి దానికి విశాఖ ముఠా రాజకీయాలు ముడిపడ్డాయి. మంత్రి ప్రకటన సరియైనదే అయినా బహిరంగంగా యీ విషయాలు చర్చించుకోవడాన్ని గర్హిస్తూ ముఖ్యమంత్రి యీ ముఠాతగవును ఇక్కడే పరిష్కారం చేయాలని కొందరు శాసనసభ్యులు, ఒక పార్లమెంటు సభ్యుడు శాంతిదూతలయారు.

ఇంతకూ మనం గ్రహించాల్సింది కాంగ్రెసు వాదులలో ముసలమే అన్ని అనర్థాలకు కారణం. ముఖ్యమంత్రి జిల్లాలలో యీ ముఠా రాజకీయాలు పెరగనివ్వకుండడమేకాదు, వాటిని సర్దుబాటుచేసి కాంగ్రెసువాదులను ఏకోన్ముఖంగా ప్రగతిపథాన పురోగమింపచేయడం అవసరం. మూడు దశాబ్దా

— 4 పేజీ

దేశానికి వెన్నెముక 'రైతు'

రైతుకు వెన్నెముక క్వాలిటీ ఇంజన్లు



6 హెచ్.పి., 8 హెచ్.పి., 10 హెచ్.పి. క్వాలిటీ ఇంజన్లు

● సులువుగా స్టార్ట్ అవుతాయి ● ఆయిల్ పొదుపు ● నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో తయారయినవి ● ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సెంట్రల్‌బ్యాంకు ఆఫ్ ఇండియా తదితర బ్యాంకులచే అప్రూవ్ చేయబడినవి.

— నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు —

కృష్ణా ఇంజనీరింగ్ కంపెని

15/18 బృందావనం, నెల్లూరు— ఫోన్: 1551

జనవాణి

పండగ సెలవులు కట్టివ్వాలి!

జనవరి 1 నుండి 20 వ తేది వరకు ఒక్క జిల్లా పరిషత్ ఎన్యూమరేటర్లుగా, సూపర్ వైజర్లుగా నియమింపబడిన ఉపాధ్యాయులు, పదిరోజులపాటు పండగ సెలవు లను కోల్పోయారు. కాబట్టి పంచాయతీ ఎన్నికలలో పనిచేసి వేసవి సెలవులను కోల్పోయిన ఉపాధ్యాయులకు 30 రోజులు పూర్తి జీతపు సెలవును వారిసెలవుఖాతాలో జమచేసిన విధంగానే పొంగల్ సెలవులను అనుభవించ లేకపోయిన ఉపాధ్యాయులకు, ఆ రోజులను వారి ఖాతాలో జమ వ్రాయునట్లు ఉత్తరువులివ్వడం అవసరం. శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు ఇందుకై కృషిచేయాలని కోరుతున్నాము.

—ఎం. ఎల్. నరసింహమూర్తి,
ఒప్పిపల్లి టి రాధాకృష్ణమూర్తి

సి. డి కార్డులవారికి చౌకబియ్యం ఇవ్వాలి!

నెల్లూరు పట్టణంలో రాషను ఎ, బి సి, డి అని నాలుగు తరగతులుగా విభజించి, చక్కెర కిరోసిన్ వగైరాలకు కార్డులు యిస్తున్నారు. సి, డి తరగతులంటే ఆర్థికంగా వెనుకబడినవారని ప్రభుత్వం గుర్తించినట్లు. బియ్యం ధర కిలో రూ 2-80 వరకు వుంది. తక్కువ ఆదాయంవారు ఇంతధరపెట్టి బియ్యం కొని బ్రతకడం కష్టం. సి, డి క్లాసు పేదల దయనీయస్థితిని గమనించి, తక్కువధరకు ఒక్కో కార్డుకు నెలకు 30 కిలోలైనా యిప్పించవలసిందిగా కలెక్టరుగారిని కోరుతున్నాను.

నెల్లూరు —టి రమణయ్య

★

మేము-మీరు

రామ–రావణలీలలు వాదోప వాదాలు

రామ – రావణలీలమీద (జనవరి 24) జరుగుతున్న వాదోపవాదాలు ఆసక్తికరంగావున్నాయి. ఈ వివాదాన్ని గురించి జనవరి 19 తేది 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ'లో ఆర్. బి. కె. అనే రచయిత కొంత వివరించాడు. ఆయన అభిప్రాయం–ఈ వివాదం పూర్తిగా ఉత్తర దక్షిణ ప్రాంత కలహమే! ఆర్య ద్రావిడ సమస్యకూడా పూర్తిగాకాదు. రావణుని గురించి ఆయనిట్లా అంటాడు - 'రావణుడు రామునికి తగిన శత్రువుగా మలచబడ్డాడు. అతడు తన పరాక్రమంతో" కైలాస పర్వతాన్ని ఎత్తి

—కొరవ 5వ పేజీలో



వెంకటగిరికాలేజీ సాంస్కృతికోత్సవ సందర్భంలో వెంపటి చినసత్యం సన్మానసభలో స్వాగతమిస్తున్న ప్రిన్సిపాల్ వై. వి. చలపతిరావు. వేదికమీద ఎడమనుండి కామదేవ్, రత్నపాప, సావిత్రినాయుడు, ఆత్రేయ, భుజంగరాయశర్మ, చినసత్యం, మేగొరె, కాంచన, శోభారాణి.

జిల్లావార్తలు ★ ★

జవహర్ భారతి– ప్రిన్సిపాల్ కరకుదనం

రాతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్లతో నడుస్తుందంటారే, సంస్థలకు సంబంధించి కూడా నిర్వాహకుల మెత్తదనం, అసమర్థత తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యానికి దారితీస్తుంది. నిర్వాహకుడు కఠినంగా వ్యవహరించగలిగితే, ఎంత అరాచక పరిస్థితి అయినా అప్పటికప్పుడు అదుపుకు వస్తుంది. కావలి జవ్హార్ భారతి విషయం అంతేజరిగింది. క్రమశిక్షణను కాపాడడంలో నిస్సహాయమైన కమిటీప్రిన్సిపాలుకు సర్వాధికారాలుఇచ్చింది. 85మంది అధ్యాపకులు సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు. ప్రిన్సిపాల్ నిర్మొగమాటంగా, కఠినంగా, నిస్సంకోచంగా, వ్యవహరించి సత్వర ఫలితాన్నిచూపగలిగారు. క్రమశిక్షణను కాపాడడంలో మున్ముందుకూడా ఈవిధంగానే వ్యవహరిస్తే, జవ్హార్ భారతి పూర్వోన్నత్యాన్ని పొందడానికి ఎంతో కాలంపట్టదు.

12వతేది ప్రార్థన పాత భవనంవద్ద, ముగ్గురులెక్చరర్ల సమక్షంలో, పాతకక్షలనుపురస్కరించుకునికోటేశ్వరరావు,వసంతకుమార్ అను ఇద్దరు హాస్టల్ విద్యార్థులు మస్తానానాయుడనే విద్యార్థిని గాయపడేట్టు కొట్టారు. దాంతో మళ్ళీ కల్లోలం ఏర్పడుతుందా అనిపించింది. కాని ప్రిన్సిపాల్ శ్రీ పట్టాభిరామరెడ్డి చురుగ్గానేకాకుండా కఠినంగాకూడా వ్యవహరించారు. కళాశాలా వరణంలో విద్యార్థులు గుమికూడటాన్ని నిషేధించారు; దౌర్జన్యంజరిపిన ఆయిద్దరు విద్యార్థులను మూడువారాలపాటు కాలేజి నుండి, హాస్టలునుండి బహిష్కరించారు. ఈ ఉత్తరువులను పొందకపోతే, అసలు కాలేజీనుండి తరిమివేయగలమని హెచ్చరించారు. ఆవిషయం వారితల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో ఆయిద్దరు విద్యార్థులు వుళ్లకపోక తప్పిందికాదు!

ఇంతేకాదు; పట్టాభిరామరెడ్డిగారు మరికొన్నిచర్యలుకూడా తీసుకున్నారు. తమ విధులను సక్రమంగా నిర్వహించవలసిదిగా అధ్యాపకులను ఆదేశించారు. క్రమశిక్షణారహితంగా వ్యవహరిస్తున్న విద్యార్థుల జాబితాను నెలాఖరులోగా తనకివ్వవలసిందని అధ్యాపకులను కోరారు; అలాంటి వారిపై చర్యతీసుకోగలమని ప్రకటించారు. క్రమశిక్షణారహితమంటే దుర్భాషలాడడం, దురుసుగా ప్రవర్తించడం, క్లాసుపరీక్షలకు హాజరుకాకపోవడం వగైరాలన్నమాట.

—కొరవ 4 పేజీలో







జె. వ. లో కేంద్ర కార్మికమంత్రి కె. వి. రఘునాథరెడ్డి. చెక్కులు మేగొర్, ఉపన్యసిస్తున్న కలెక్టరు ఉజ్జ్వలకాంతి రే.

గవర్నరు, స్పీకరు, ఐదుగురు అమాత్యులు.....

ఈ మంత్రిపుంగవుల పర్యటనా విశేషాలు వారంవారం బలవంత మాఘస్నానాలై పోయాయి.- మాకూ,మీకూ! ఐతే పాఠకులోక విషయం గమనించాలి. ఇవి మంత్రులకోసం, వారి వందిమాగధులకోసం ఇస్తున్న వార్తలుకావు. సాధారణంగా స్తబ్దుగా నిర్లిప్తంగావుండే మన పల్లెలు, వాటి సమస్యలు, కోరికలు, స్థితిగతులు వగైరాలను ప్రకటించుకునేది ఈ మంత్రుల పర్యటనా సందర్భాల్లో నే! మంత్రుల పర్యటనలంటే, మనగ్రామాల ఈతిబాధలను పాఠకుల చూపులో నిలపాలనే ఉద్దేశంతోనే ఈవార్తలను విస్తృతంగా ఇస్తున్నాము. ఈకర్తవ్యమువల్లసాలను త్రోసిపారేసి, గ్రామసమస్యలకే ప్రాధాన్యమివ్వడం జరుగుతూంది. ఐతే ఆవారం స్థలలేమి; మర్తసరిగానే ముగ్గించుకోవాలి.

ఈసారి పదివారాలా మంత్రాగ్రాలు తాకిడి కాగానేఉండింది. తాత్కాలిక గవర్నరు, స్పీకరు, ఒక కేంద్రమంత్రి, నలుగురు మంత్రులు- ఇంతమంది దాడిచేశారు, మన నెల్లూరుమీద.

గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి కుటుంబ పరివార సమేతంగా 11 తేది మధ్యాహ్నం

—కొరవ 4 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విహర్మకుడు

డిక్లరేషన్ల గడువు పొడిగింపు ఖాయం!

వరిపైర్ రైతాంగం కిందికి భూమి కలవారు డిక్లరేషన్లు దాఖలుచేసే గడువు ఫిబ్రవరి 28 నుండి పొడిగించబడడం ఖాయమనే చెప్పవచ్చు. అయితే ఆపొడిగింపు మార్చి ఆఖరువరకు వుంటుందా, లేక ఏప్రెల్ 15 తేదీవరకు వుంటుందా అనేది ఖచ్చితంగా తెలియడంలేదు. ఏప్రెల్ 15వరకు వుండ వచ్చునంటున్నారు. నేడోరేపో అధికారికంగా ప్రకటన వెలువడుతుంది.

డిక్లరేషన్ల గడువు విషయంలో రైతుల్లో ఆందోళన, ఆందోళన తీవ్రంగానే వుంది. కాని, డిక్లరేషన్లు దాఖలుచేయడానికి రెండునెలలగడువు (జనవరి, ఫిబ్రవరి) యిస్తే చాలకుంటే, ఇంకోనెలయిస్తేమాత్రం చాలుతుందా? అవసరంలేకపోయినా, గడువు పొడిగింపు కోరడం మనకు అలవాటైపోయింది; పొడిగించడం ప్రభుత్వానికి పరిపాటైంది!

సమ్మెలు-దీక్షలు

నెల్లూరుటవునులోని ప్రెస్‌వర్కర్లు 14 తేదినుండి సమ్మెచేస్తున్నారు. అంటే టౌనులోని 50 ప్రింటింగ్‌ప్రెస్‌లు వారంరోజుల నుండి మూతపడివున్నాయన్నమాట. ఈ వారం 'జమీన్‌రైతు' ఆలస్యంగా సరఫరాకావడానికి అదే కారణం.

వర్కర్లకు కనీసవేతనం నెలకు 300 వుండాలనేది వారికోర్కె. కష్టకాలం; వేతనం ఎక్కువచేయమని అడగడంలో అసమంజసం ఏమీలేదు. కాని వర్కర్లు సంప్రదింపులు ఏమీలేకుండా ఏవిధమైనా రహితంగా నేరుగా సమ్మెకుదిగడం, ఎవరి సలహో ఏమోకాని, పొరపాటుచేశారు. ఎప్పుడైనా బెదిరింపుధోరణికంటే సామరస్యమైన సత్ఫలితాలనిస్తుంది; వర్కర్లు ఇప్పటికైనా సమ్మెవిరమించి, సవ్యరూపంలో పని ఎక్కపెట్టుకోవడం మంచిది.

'నిప్పో' బ్యాటరీఫ్యాక్టరీ గొడవ అట్లనే వుంది. సమ్మెవిరమింపబడి, నిరాహారదీక్ష ప్రారంభమైంది. ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఓబులరెడ్డి కలెక్టరుతో సంప్రదింపులు జరుపుతున్నారు.

మన కార్మికమంత్రి, నెల్లూరుకు ఈపరిశ్రమ రావడానికి కారకుడైన శ్రీ రఘునాథరెడ్డి మొన్న నెల్లూరువచ్చినపుడు, చిన్నవిషయమనుకోకుండా, దీన్ని పరిష్కరించిపోయివుండవలసిందిగదా!

ఎరువులు-అపరాధం

నెల్లూరులో పర్మిట్‌మీద ఇచ్చే యూరియాబస్తాకు వ్యాపారులు అదనంగా రెండుమూడు రూపాయలు వసూలుచేస్తున్నారు. దాన్ని బిల్లులోచేర్చరు; అనామత్తు వ్యవహారం! దుగ్గిరెడ్డి అనేవ్యాపారి నిర్భయంగా మూడురూపాయలవంతున వసూలుచేశాడు. ఏమని అడిగితే, అమ్మకంలో ఆలస్యానికి, రైతులమీద అపరాధమట!

ఇది అన్యాయం, అక్రమం. ఈదోపిడినిఅరికట్టాలని అధికార్లనుకోరుతున్నాము.

ఎరువుల స్టాకులు పుష్కలంగా వున్నాయి నెలతరబడి ఖర్చుకాక, పెట్టుబడులు నిల్చిపోయి, వడ్డీలు పెరిగిపోయి, వ్యాపారస్తులు కంపెనీలనుండి ఎరువుల కోటాలు తీసుకోవడం మానేసినట్లున్నారు. వ్యాపారులవద్దనున్న స్టాకునంతా వ్యవసాయశాఖ తీసుకొని నిల్వచేసి, సీజనులో కొరతలేకుండా పంపకంచేయకూడదా? వ్యవసాయశాఖ కలెక్టరుతో సంప్రదించి, ఇటువంటి ఏర్పాటుకు పూనుకోవడం అవసరం.

నీటి కరవు

నెల్లూరుటవునులో తిండికరువు, నీటికరువు రావడమంటే విపరీతమైన పరిస్థితిగానే పరిగణించాలి!

ఈసంవత్సరం జనవరిలోనే నెల్లూరుకు నీటికొరత ఏర్పడింది. ఏట్లోని బావుల్లో నీరు నగాటికినగం తగ్గిపోయింది ఇంకరెండడుగులు గాని తగ్గితే, టవునుకు నీటిసరఫరా ఆగిపోవచ్చు నే!

50వేల రూపాయలు ఖర్చుచేసి ఏటిపాయలు మళ్లించి వెళ్లిన [illegible] లేకుండాపోయె సమయమే మూసుకుపోయె కలానికి నరు శ్రీ నాగేశ్వరరావు అప్రమత్తంగానే వున్నారు. కలెక్టరు శ్రీ శేను శీనావుకూడా పాటుపడ్డారు; పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను పురమాయించారు. తక్షణం పని మొదలుపెట్టమన్నారట; నిధిని మంజూరుచేయగలనన్నారట కలెక్టరు. నాగేశ్వరరావుగారి పాలన దురుగ్గా, సమర్థంగావుంది అందువల్ల నీటికరవురానివ్వరనే ఆశించవచ్చు.

దీనికి శాశ్వత పరిష్కారం అవసరంగావుంది. మనమంత్రులు, శాసనసభ్యులు నెల్లూరుకు నీటికొరత రాకుండా తగిన చర్యలు జరిపించ గలరని ఆశిస్తాము.

అమ్మాయి ఆత్మహత్య!

వి. ఆర్. కాలేజీ ఫైనల్ బి. ఎ. విద్యార్థి-టి. ప్రతాప్ (18). మూలపేట ట్రెయినింగ్‌స్కూలు విద్యార్థిని బి. జ్యోతి (16) గాఢంగా ప్రేమించుకున్నారట, పెళ్ళిచేసుకోవాలనుకున్నారట ఇద్దరూ మూలపేట-రావాగాంధీవీధిలో ఎదురెదురు ఇళ్లలో వుండేవారు. ఇరువురూ రెడ్డికులస్థులు; మంచికుటుంబాలకు చెందినవారే ఏనా ఎందువల్లనో అమ్మాయితల్లిదండ్రులు వారి పెళ్ళికి ఇష్టపడలేదట. అబ్బాయివైపువారి కసలీ విషయమే తెలీదుట.

హృదయాలు కలిసినా, జీవితాలుకలిసే అవకాశంలేకపోవడంతో ప్రేమికులు నిరాశ పొందారు; జీవితాలమీద విరక్తి చెందారు. 15 తేది రాత్రి ఇద్దరూ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుని, అమరప్రేమికులు కావాలనుకున్నారు. అనుకున్న సమయానికి, అనుకున్నట్లే తమతమ ఇళ్ళలో నిద్రమాత్రలు మింగేశారు.

పెద్దలకు తెలిసి, వెంటనే ఇద్దర్నీ పెద్దాస్పత్రిలో చేర్పించారు. పాపం, అమ్మాయి ఆరాత్రే మరణించింది. అబ్బాయి కోలుకొంటున్నాడు.

Jawahar Bharati Kavali

There is a part-time Hindi Lecturer's post in the College The post will be upto 30.4.75 Candidates who have passed M.A. (Hindi) at least in II nd class (50%) may attend an inteiview directly on 23.2.75 at 8 a. m. in the College at thier own expense.

D·Ramachandra reddy
Rector.



సూర్యనారాయణరెడ్డి - వసుంధర

శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి కుమారుడు, హైదరాబాదు-శ్రీ బృందావనహోటలు యజమాని శ్రీ సూర్యనారాయణరెడ్డికి; రాజంపేట, శ్రీ పి. శేషారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి వసుంధరకు 16 తేది మద్రాసు న్యూవుడ్‌ల్యాండ్స్ హోటల్‌లో వివాహం జరిగింది.

నెల్లూరు బజారు

మొలగొలుకులు (కొత్తవి) పుట్టి	1000-00
మసూరి	1200-00
మొలగొలుకుల బియ్యం	
70కి. శట్టి (పాతవి)	210-00
,, (కొత్తవి)	130-00
సజ్జలు	2000-00
జొన్నలు	2000-00
రాగులు	1700-00

(మొదటిపేజీకొరవ)

నుండి వాగ్దానంచేస్తున్న భూసంస్కరణలు అమలుచేసే ఆయన హయాంలో యీ ముఠారాజకీయాలు, భోజనాయకుల తగవులు అసలు రాజకీయప్రశాంతతకే భంగం తీసుకొనిరావచ్చు ఆయన ప్రత్యర్థులు కోరుకుంటున్న బంగారు అవకాశం తానుగా వారికి కల్పించినవాడుకావచ్చు.

సూళ్ళూరుపేట గ్రామపంచాయతి

వేలము నోటీసు

Rc No. 29/75A2 Dt. 17-2-75

సూళ్ళూరుపేట గ్రామపంచాయతివారి యీక్రిందికనపర్చిన వేలములను 10-3-75 తేదిన మధ్యాహ్నము 2-30 గంటలకు పంచాయతి కార్యాలయము వద్ద బహిరంగముగా సదరు పంచాయతి కార్యనిర్వాహణాధికారిచేగాని లేదా వారి అనుమతిపొందినవారిచేగాని నిర్వహించబడును. వేలములో పాల్గొను వారు క్రిరది నిర్ణయించినటువంటి ధరావత్తును చెల్లించవలయును- పంచాయతి నోటీసులో స్థిరాస్తులు గలవారు కార్యనిర్వాహణాధికారిచే పాడ వచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వేలము వివరములు 1975-76 ఒక్క సంవత్సరకాలంమాత్రము	ధరావత్తు
1. మత్స్యమాంసము మార్కెటునందు రుసుము వసూలు చేసుకొను హక్కు	100-00
2 కూరగాయలమార్కెట్టు రుసుము వసూలు చేసుకొనుహక్కు	100-00
3 బండ్లదొడ్డి రుసుము వసూలుచేసుకొను హక్కు	50-00
4 బస్సుస్టాండురుసుము వసూలు చేసుకొను హక్కు	100-00
5 బస్సుస్టాండువద్ద బుక్కుస్టాలు వుంచుకొను హక్కు	25-00
1975-76 నుండి 1977-78 మూడుసంవత్సరములకాలము (1-4-75 నుండి 31-3-78) శ్రీ పొట్టి శ్రీరాములు భవనము నందు వాల్గుకొట్లు వడువుకొనుహక్కు కొట్టు ఒక్కొక్కటికి	50-00

వి. వి. రమణయ్య.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సవరణ

14-2-75 సంచికలో 9 వపేజి 5వ కాలములో ఆలరి కోర్టు వర్లికేషనులో 7,8 రెస్పాండెంట్ల పేర్లు దొడ్ల పద్మావతమ్మ తిక్కవరపు రుక్మిణమ్మకు బదులుగా గునపాటి పద్మనాభరెడ్డి. అ. శ్రీధరరెడ్డిగ చదువుకునేది.

ఎస్. పి. ఆర్. ఏకలరావు.
అడ్వకేటు



శ్రీ కృష్ణా ఆయుర్వేద నిలయం వారి

మేహవ్రణసంజీవ

(పూవరేపణ లేనిది)

మేహవ్రణములు, మేహపొడలు, చెవిపోట్లు చర్మజబ్బులు, కరతమ్మ ముళ్ళగాయములు కామెర్లు మరియు స్త్రీపురుష సుఖవ్యాధులు వగైరా జబ్బులకు గ్యారంటీ చికిత్స.

—చికిత్స చేయువారు—
బి. శేషారెడ్డి
కొండాయపాళెం, నెల్లూరు-4
(అనికేపల్లి బస్ రూటు)

గూడూరు పంచాయతీసమితి

టెండరు నోటీసు

Rc. No. B I 82/75 తే 14-2-75

1. 28-2-75 తేదినగాని అంతకంటె ముందుగాని గూడూరు పంచాయతీసమితి ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల వుపయోగార్థము శ్రేష్ఠమైన టేకుతో యీక్రింది తెలుపబడిన కొయ్యవస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడినవి.

(a) నల్లబల్లలు: 4'×3'×¾" with Stands
(b) ఆఫీసుకుర్చీలు: (Bug proof)
(c) నేలపలకలు: 6'×12"×¾" మందముతో మూడుకాళ్ళు అమర్చినవి.
(d) ఒకసొరుగుగల టేబిలు: 2½'×1'-9"×2½'

2 కాంట్రాక్టు మొత్తం షుమారు రు 20,000/– లు టెండరుసుము రు 5% "గూడూరు పంచాయతీసమితి జనరల్ ఫండు"నకు చెందునట్లు గవర్నమెంటు ఖజానాలో ధరావత్తు చెల్లించి, బాటిసుల చలానాను టెండరు ఫారమునకు జతపరచవలయును

3. 25-3-75 వ తేదిముందునుండి ఎట్టిఆటంకమునులేకుండ సరఫరా చేయు మొత్తంవస్తువులు తే 25-3-75 తేదిలోగా పూర్తిగా సరఫరా చేయవలెను. తగుకారణముతెల్పకయే టెండర్లను స్వీకరించుటకుగాని తిరస్కరించుటకుగాని క్రింది తెల్పుడినవారికి పూర్తిఅధికారముకలదు.

4 టెండరు ఫారములకు, ఇతర వివరములకు ఒక రూపాయి గూడూరు పంచాయతి ఆఫీసులో చెల్లించి, ఆఫీసు పనిచేయుకాలములలో 12-00 గంటలలోపున గూడూరు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారివద్దగాని, ఆఫీసు మేనేజరుగారివద్దనుండిగాని పొందవచ్చును.

టెండరుదారుడు సామానులను గూడూరుపంచాయతీసమితి ఆఫీసునకు 25-3-75 లోగా చేర్చవలయును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ది నెల్లూరు సహకార భూమితనఖాబ్యాంకు లి.,

No. L. F. 8

నెల్లూరు

సభ్యుల నుండి రావలసిన అప్పులు	రు. 58,40,000
మెంబర్ల షేరుధనము	5,79,380

నెల్లూరుతాలూకాలోని వ్యవసాయదారులకు క్రొత్తబావులు త్రవ్వుటకు, పాతబావులు మరమ్మతుచేయుటకు, ఎలక్ట్రిక్ మోటార్లు, ఆయిల్ యింజన్లు ట్రాక్టర్లు కొనుటకు, పొలము మరమ్మతుచేయుటకు, పాడిమట్టలకొనుటకు, మరియు నిమ్మతోటలు వేయుటకు, అభివృద్ధిచేయుటకు యితరపనులకు అప్పులు ఇవ్వబడును.

బాకీదారులకు విజ్ఞప్తి

వాయిదా 1-3-75 తేదిలోపల వాయిదా మొత్తమును పూర్తిగాచెల్లించిన వారికి రు 100/ లకు 2-00 లు చొప్పున రిబేటు యివ్వబడును.

శ్రీ నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి	ప్రెసిడెంటు.
శ్రీ కుండా పట్టాభిరామరెడ్డి	వైస్‌ప్రెసిడెంటు
శ్రీ దువ్వూరు వీరరామరెడ్డి	మెంబరు
శ్రీ చిత్తూరు వెంకటశేషురెడ్డి	డైరెక్టరు
శ్రీ నల్లా రామసుబ్బారెడ్డి	,,
శ్రీ ప్రాతు దశరథరామమూర్తి	,,
శ్రీ యస్. సుబ్బసింగ్	,,
శ్రీ దువ్వూరు బలరామిరెడ్డి	,,
శ్రీ వల్లూరు దశరథరామయ్య	,,

సి. సుందరేశన్,

కార్యదర్శి

మంత్రులు
(2 వ పేజీతరువా)

వచ్చి పి డబ్ల్యు. డి. అతిథి గృహంలో విడిదిచేసి, సాయంకాలం వెళ్ళారు. ఈ లోగా అధికారానధికారుల పరివరామర్శలేగాక, జి. వ. చేర్మన్ శ్రీ మేగోరె జిల్లాకాటకపరిస్థితులు వివరిస్తూ ఒక వినతిపత్రమిచ్చారు. జిల్లాకు రెండు రిగ్గులు కావాలని, ఉన్న వాటి బడ్డెటుకేదనేసాకుతో ఒకాలపట్టణం తరలించారని, మెట్టతాలూకాల్లో మంచినీటి క్కూడా దిక్కులేని పరిస్థితి దాపురించిందని ఆయన చెప్పారు. గవర్నరు సానుకూలంగా విని, ప్రభుత్వానికి తెలియజేస్తామని, జిల్లాకు సహాయం లభించేట్టు చూస్తామని హామీయిచ్చారు.

రఘునాథరెడ్డి సోమశిల పౌరోహిత్యం

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిది ఒకటిన్నరరోజుల పర్యటన. 11 తేది రాత్రివచ్చారు; 12 ఉదయం బోడిగాడి తోట, వెంకటేశ్వరపురం 'ముకిలవాడ'లను తిలకించి, పరిశుభ్రంగా వుండమని ఉద్బోధించారు. తర్వాత జి. ప. సమావేశం-ఎందువల్లనో చాలాపేలవంగా చప్పగా ఉండింది. సమితిరాజులు ఒకరిద్దరే హాజరయ్యారు. మేగోరె సోమశిల, కృష్ణాపట్నం మొదలు సకల విషయాలూ ప్రస్తావించారు. గూడూరు సమితిరాజు సి. సి. ఆర్. గోపాలరెడ్డి-సూళ్ళూరుపేటకన్జర్వేటర్కు, వెంకటగిరిమాదిరి పూర్తిగ్రాంటు మంజూరు చేయించాలని; మెట్టప్రాంతానికి రోటరీ రిగ్గు కావాలని; తనసమితి ప్రాంతంలో 99 శాతం పంటలేదుగనక లెవీ మినహాయించాలని కోరారు. ఎమ్మెల్సీ డేగా రాం గోపాలరెడ్డి సోమశిల ఈసారి ఎన్నికల్లో ఒకనినాదం కాబోతదన్నారు. అంతే ఈలోగానే వచ్చెయ్యాలని! ఎల్. వి. కృష్ణారెడ్డి, ఎం. పట్టాభిరామరెడ్డి వగైరా సభ్యులుకూడా ప్రసంగించారు. జిల్లా కలెక్టరు యు. కె. కే. మొట్టమొదటిసారిగా జి. ప. లో మాట్లాడుతూ పరిశుభ్ర పరిపాలన చెయ్యగలనన్నారు.

రఘునాథరెడ్డి-సోమశిల విషయంలో తాను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలమధ్య పౌరోహిత్యం వహించగలనని 'కమిట్‌మెంట్' లేకుండా, తాయిశక్తులా ప్రయత్నిస్తానన్నాడు. కృష్ణాపట్నం విషయంలో సాంకేతికపరమైన ఇబ్బందులున్నాయని, అయినా ప్రయత్నిస్తాననీ; జిల్లాలో అందరూ ఐక్యంగా పనిచెయ్యాల్సిన సమయమాసన్నమైందనీ-అన్నారు.

మధ్యాహ్నంమీదట వారసోసియేషన్, డి. కె. డబ్ల్యు., వి. ఆర్. కాలేజిల్లో రఘునాథరెడ్డి ప్రసంగించారు. వి. ఆర్. కాలేజిలో సాదామంత్రి ఉపన్యాసంమాదిరేమ; వి కాలేజి ప్రొఫెసరో ప్రసంగించినట్టుండింది స్థలం లేదుకానీ అంతా ఇవ్వదగిందే!

ఇటీవల నిప్పో ఫ్యాక్టరీలో వారం రోజులు సమ్మెపోరాటం నడిపి, విరమించుకున్న పాత 'ఇనెమా' కార్మిక సంఘానికి మంత్రిగారు కళ్యాణసదన్లో కొత్తగా ప్రారంభోత్సవం చేశారు.

13 ఉదయం జి ప. అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం - చెప్పుకోదగ్గ విశేషాలేంలేవు. తర్వాత ఐ. టి. ఐ. విద్యార్థుల సభలో ఉపన్యసించి మద్రాసు వెళ్ళారు రఘునాథరెడ్డి.

నాయుడుపేట పంచాయతీ సౌభాగ్యం-దౌర్భాగ్యం!

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లకలావు లక్ష్మణదాసు తిరుపతిలో విమానందిగి మద్రాసువెళ్తూ, మార్గమధ్యంలో అలుపు తీర్చుకోడానిక్కాదూ నాయుడుపేటలో ఆగి,మంచినీళ్ల రెండో ఓవర్ హెడ్ ట్యాంకుకు పునాదిరాయి వేశార; రెండేళ్లను ది కంచమగా ఆడ్తున్న వీధి గడియారానికి సరికొత్త రిబ్బను కత్తిరించారు మేగోరె అధ్యక్షించిన సభలో ఉపసర్పంచ్ ఎం. వెంకటశ్వప్పయ్య తమ 4 లక్షల పంచాయితీ నిధులను ఖర్చు పెట్టుకోనివ్వండిప్రభో - అని అర్థించారు. సి. సి. ఆర్. గోపాలరెడ్డి గూడూరు సమితిలో మంచినీటి కటకట వర్ణించారు. ఎం. పి.- శ్రీ జనార్దనరెడ్డి, ఈపూరు కుమారస్వామిరెడ్డి, వగైరా ఉపన్యసించారు. డి పార్థసారథిరెడ్డి అనే విద్యార్థి నాయుడుపేట దోమలబాధ, రోడ్ల దుస్థితి విన్నవించారు. పండమంత్రికిపైగా చేవాళ్ళుచేసి సమర్పించుకున్న ఒక వినతిపత్రంలో పంచాయితీపాలనను ఈకకుఈకగా విమర్శించబడింది. సర్పంచ్ పెసల గురవ్వశెట్టి హయాంలో ఒక్క మంచిపని జరగలేదనీ; మంచినీటి పథకం కూడా పూర్వపు సర్పంచ్ హయాంలో మంజూరైందేననీ; కుక్కలు, కోతులు, దోమలబాధతో నాయుడుపేట జీవితం దుర్భరమైపోయిందనీ; కుక్కకాటుక్కూడా వైద్యసదుపాయంలేదనీ; ఎగ్జిక్యూటివాఫీసరు నెల్లూర్లో కాపురముంటాడనీ, అడిగే దిక్కేలేదనీ; లక్షలు గడిస్తూన్న బస్టాండులో మరుగుదొడ్డుకూడా కట్టించలేని అసమర్థపాలనగావుందనీ- అందులో పేర్కొన్నారు. కుక్కలబెడద తీర్చలేని పంచాయతీ, తమనిధుల వినియోగానికి ప్రభుత్వం అనుమతించడంలేదనడం ఆడలేనమ్మ దరువుగా వుందని వారి విమర్శ. చివర్న సర్పంచ్ గురవ్వశెట్టి వందనసమర్పణచేస్తూ, ఇక పంచాయతీకిరానని చెంపలు వాయించుకుని దణ్ణంపెట్టేశాడు!

తర్వాత సూళ్ళూరుపేటలో సమితిరాజు పేరారెడ్డి తేనీటివిందిస్తే, సర్పంచ్ వెంకటేశ్వర్లుగుప్త వగైరాలు సన్మానమేచేసి, ప్రయినేజిస్కీముకు, కూరగాయలమార్కెట్టుకు 2 లక్షలు ఇవ్వ, పరిసరగ్రామాలకు కరెంటు కోరారు.

తెలుగుమహాసభలు—తారలసందడి

15 తేది మంత్రులు శ్రీ ఆనం వెంకటరెడ్డి శ్రీ మండలి వెంకటకృష్ణారావు వచ్చారు. తెలుగుమహాసభల సహాయార్థం వి. ఆర్. కాలేజి ఆవరణంలో సినీతారలు ప్రదర్శించిన నాటక కార్యక్రమాలకు వెంకటరెడ్డి ముఖ్యఅతిథి; 3 లక్షలా 20 వేలు వసూలుచేసి మండలికిసమర్పించుకున్నారు. ఐనకేస్తే రాలనిజనం. సినీతారలు నాలుగ్గంటలసేపు నాటకాలు, నాట్యాలు ప్రదర్శించి సందడిచేశారు. ప్రదర్శనలు తారల పేరు ప్రతిష్ఠల స్థాయిలో లేకున్నా, పర్వాలేదనిపించాయి.

రైతుమహాసభ పేరిట ఇంజన్ల హడావుడి!

మోటార్లు, ఆయిలింజన్లసుందరరాజులు కంపెనీ దొరస్వామి వ్యవసాయాభివృద్ధి ప్రదర్శనలు, రైతుమహాసభపేరిట 16 తేది మంత్రులు గింత్రుల్ని పిలిపించి హడావుడి చేశారు. కోఆపరేటివ్‌బ్యాంకు సభ్యవంలో రకరకాల వ్యవసాయోపకరణ పరికరాలు ప్రదర్శించారు. స్పీకరు ఆర్. డి. ఆర్., మంత్రులు వెంకటరెడ్డి, చనుమోలు వెంకట్రావు, మాజీమంత్రి కిలారి గోపాలనాయుడువచ్చారు.

మధ్యాహ్నం కస్తూరిదేవివిద్యాలయంలో రైతుసభన్నారు. కానీ అది వ్యాపార సభగానేవుండింది. ఆనం వెంకటరెడ్డి పొడలకూరు కెనెర్స్టీసన్ను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నాడు. చనుమోలు-రూ సంస్కరణదృష్ట్యా తక్కువ పొలంలో ఎక్కువ పంట తీయాలన్నారు. సుందరరాజులు కంపెనీభాగస్థుడు దొరస్వామిని అందరూ అభినందించారు. రైతుసభలో రైతులు మాట్లాడలేదు, రైతుసమస్యలు చర్చించబడనూలేదు.

16 తేది ఉదయం టౌన్‌హాలావరణములో భారత్ ఇంజనీరింగ్‌కంపెనీ వారొక ఇంజన్ల ప్రదర్శనపెట్టి, ఆనం వెంకటరెడ్డిగారిచేత రిబ్బన్ కత్తిరింపచేశారు.

• • •

బుచ్చిసమితి తుమ్మేర్లలో సమితి ఎలిమెంటరీ స్కూలుకోసం 12 వేలతో నిర్మించబడ్డ కోటంరెడ్డి నరసారెడ్డి స్మారక భవనాన్ని 16 తేది స్పీకరు శ్రీ ఆర్. డి. ఆర్. ప్రారంభించారు. అందులో కోటిరెడ్డి రంగారెడ్డి విరాళం 5 వేలట. సభకు మంత్రి శ్రీ చనుమోలు అధ్యక్షించారు; సమితిరాజు మేదారె బుచ్చిని, తుమ్మేర్లముప్రైవేటు ఆవలిగ్రామాల్తో కలిపేందుకు తుమ్మేర్లవద్ద వంతెన కావాలని, 18 గ్రామాలకు కరెంటు కావాలని కోరారు. మంత్రి వచ్చే ఏడు వంతెనవిషయం చూస్తామన్నారు. గ్రామస్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావాలన్నారు.

—

జిల్లావార్తలు
(2 వ పేజీతరువా)

ఆయనకు అప్పగించిన కమిటీని కూడా అభినందించక తప్పదు.

" " "

కావలి యూత్‌ఫోరం మహిళావిభాగం వారు 16 తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపారు. డాక్టరు శ్రీమతి సి. శాంతకుమారి అధ్యక్షత్వహించారు. ఉమాదేవి, జయలక్ష్మి, రమాదేవి, లలితహేమలత, వలిం శ్రీసమానహక్కులను గూర్చి గట్టిగా మాట్లాడారు. ఫోరం కార్యదర్శి శ్రీ వై. వి. రత్నం తీర్మానాలు ప్రవేశపెట్టారు. రత్నంతప్ప, అంతా ఆడమళయాళమే; అందరూ విద్యావంతులైన యువతులే! అదే ఆ సభ ప్రత్యేకత.

—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజాపనులు (ఆర్ అండ్ బి.) శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము (ఆర్. అండ్ బి.)
స్పెషల్‌డివిజన్ పి. బి. నెం 706 విజయవాడ-10

C. T. No. 30/74-75 — తేది 28-1-75.

టెండరు నోటీసు

ఈక్రింద తెలిపిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.) స్పెషల్‌డివిజన్ విజయవాడ 520010 వారు రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరుచున్నారు. సీల్డుటెండర్లు 1-3-75 తేది సాయంత్రం 2-30 గంటలవరకు తీసుకొని ఆదేరోజు 3-00 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు స్వీకరించు తేది	22-2-75 సా. 5 గంటలవరకు
టెండరుషెడ్యూలు ఇచ్చుతేది	26-2-75 నుండి 28-2-75 వరకు
టెండరు షెడ్యూలు రెమిట్ చేయవలసిన పద్దు	"882 III OR"
ఇ యం.డి. కట్టవలసిన విధము	డిమాండుడ్రాఫ్టు రూపంలో ఏ షెడ్యూలు బ్యాంకులోగాని, చలానారూపంలో గవర్నమెంటు ట్రెజరీలోగాని కట్టవలెను.

నిరుద్యోగ ఇంజనీర్లు (గ్రాడ్యుయేట్) చేయబడిన ఇంజనీర్లకు మినహాయింపువున్నది వారుడివిజన్లో రిజిస్టరై యుండవలెను.

ఎగ్జిక్యూటివ్ యింజనీరు (ఆర్. అండ్ బి.) స్పెషల్ డివిజన్. విజయవాడవారు ఏ టెండరునుగాని లేదా అన్నింటినిగాని ఎలాంటి కారణము తెలుపకుండానే తిరస్కరించుటకు అధికారము కల్గియున్నారు.

నెం.	పనిపేరు	కాంట్రాక్టు విధము	టెండరుషెడ్యూలు ఖరీదు	కట్టవలసిన ఇ.యం.డి	పనిని పూర్తి చేయుకాలము
	విజయవాడ-చిన్నఅవుటపల్లిరోడ్డు ప్రస్తుతమున్నరోడ్డును మెటల్ మరియు బ్లాక్‌టాపింగ్‌తో గట్టిగావేయుట				
1	కి.మీ. 12-00నుండి14-00వరకు	లంపసమ్	రు. 20.85	రు. 2,500	6 నెలలు
2	,, 16-80 నుండి 18 వరకు	,,	15-65	1,400	4 నెలలు
3	,, 20 నుండి 20-80 వరకు	,,	10-45	1,000	4 నెలలు
4	,, 22-20 నుండి 23-20 ,,	,,	15-65	1,420	4 నెలలు
5	,, 31-40 నుండి 32-40 ,,	,,	15-65	1,220	4 నెలలు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.)
స్పెషల్ డివిజన్ విజయవాడ.

DIPR 73-Advt-75

'దొరబాబు' సభ

ఎవరిమీద అక్కినేని అక్కసు?

'దొరబాబు' చిత్రం శత దినోత్సవం ఫిబ్రవరి 9 న శేష్ విజయగార్డెన్స్‌లో జరిగింది. సభను అధ్యక్షుడిన శివాజీగణేశన్ రెండుముక్కలు మాట్లాడి, వేరేకార్యక్రమం ఉండడంవల్ల ఎన్. టి. ఆర్. ను అధ్యక్ష స్థానంలో కూర్చుండబెట్టి వెళ్ళారు. ఇక సభ మతి బహుమతుల నందజేసింది.

ఎన్. టి. ఆర్. హుందాగా కార్యక్రమాన్ని నడిపారు. ఒక్కసారి ఉపన్యాసకుల్ని పిలవటంలో 'మిలిటరీకమాండ్' స్ఫురించిందికూడా! తర్వాత కొంచెం సవరించుకున్నారు.

నాగేశ్వరరావు ఉపన్యాసం పెద్దసంచలనాన్నే లేకెత్తించింది. 'దొరబాబు' చిత్రం

బ్రహ్మానందరావు

'అన్‌ఫినిష్‌డ్ పిక్చర్' అన్నారాయన. ఇంకా తనతో షూటింగ్‌జరగాల్సినభాగాలున్నాకూడా, అవి తీయకుండానే పిక్చర్ రిలీజ్ చేశారన్నారు. ఆయన అమెరికా వెళ్లేముందు 'దొరబాబు' చిత్రాన్ని జనవరిలో విడుదలచేయవలసిందని చెప్పారట. కాని నిర్మాతలు నవంబరులోనే విడుదలచేశారు. అసంపూర్తి చిత్రాన్ని ఎందుకు విడుదల చేయాల్సొచ్చింది అని ఆగ్రహం చెంది, నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు ఏ ఇబ్బంది ఉన్నాయో తనకు తెలిదన్నారు ఆయన.

నిజానికి—ఆయనకు తెలియనిఇబ్బంది లేదికాదు. తెలిసినా అవి బహిరంగంగా చెప్పేందుకు వీలుకావు. నిర్మాత కొన్ని లక్షలు, డిస్ట్రిబ్యూటర్లు మరికొన్ని లక్షలు ఆ చిత్రం పై పెట్టుబడిపెట్టి ఉంటారు. ఇంకా మూణ్ణెల్లాగాలంటే వడ్డీ డబ్బులు దండుగ. పైగా జనవరినెల అనేసరికి సాధారణంగా విడుదలయ్యే చిత్రాలసంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ ఆలోచించే వారు నవంబరులో విడుదలచేసి ఉంటారు

నాగేశ్వరరావు వెల్లడించిన మరోముఖ్యమైన విశేషమేమంటే— 'దొరబాబు' చిత్రానికి ఆయనా, మంజుల కలిసిన ఒక పాట చిత్రణైతేషణ ఉంది. ఆ సంఘటనలో డ్యాన్స్‌మాస్టర్ హీరాలాల్, నాగేశ్వరావు మంజులను ఎత్తి పట్టుకునే మూవ్‌మెంట్‌ఒకటి ఉంచారు. ఆరోజుల్లో నాగేశ్వరావు ఆరోగ్యం సరిగాలేదు. మంజులను ఎత్తితే తనకు హార్ట్‌ఎటాక్ వస్తుందని ఆయనభయం. ఆ భయాన్ని హీరాలాల్‌కూ, డైరెక్టర్ రామారావుకూ చెప్పారట. కాని—తీరా తాను లోకేషన్‌కు వచ్చేసరికి తన సూచనలేవీ పాటించలేదట వారు.

ఆర్టిస్ట్ అనేవాడు ఆ మూడ్‌లోకి వచ్చినతర్వాత ఇక వెనుకాముందూ ఆలోచించడని, ఏదేమైతే అదే జరుగుతుందని, వారుచెప్పినట్టే తాను మంజులను ఎత్తానని కాని అదృష్టవశాత్తు హార్ట్ ఎటాక్ రాలేదని అన్నారాయన. ఒకవేళ అదేగనక వచ్చి, తానుమరణించిఉంటే ఏమయ్యేది?' అని ఆవేశంవచ్చి డ్యాన్స్‌మాస్టర్, డైరక్టరుపై అరచారట! ఆరోజు ఆ ఇద్దర్నీ బాధ పెట్టినందుకు క్షమాపణ చెప్పుకున్నారు నాగేశ్వరరావు.

ఇలా నాగేశ్వరరావు ఉపన్యాసమంతా ఆరోజు కారాలు మిరియాలు నూరుతూనే జరిగింది. ఆయనకు ఎవరిపై అక్కసు ఉందో తెలియని విషయం. నిర్మాతపై ఉండా అనుకుంటే ప్రసాద్ మంచివాడు; నాగేశ్వరరావు చిత్రాలను నిర్మిస్తున్న వ్యక్తి. డైరెక్టర్‌పై ఉండేందుకు అవకాశంలేదు. ఎందుకంటే ఆయనకు అల్లుడవుతాడాయన! ఆ పెళ్ళి ఆయన జరిపించిందే. ఇక మిగిలింది డిస్ట్రిబ్యూటర్లు నవంబరులోనే చిత్రాన్ని విడుదల చేశారని అయిఉండాలి. జనవరిలో జరిగితే నిర్మాతకు మరో పదిలక్షల రూపాయలైనా వచ్చిఉండేవని ఆయన అందనా! నిర్మాతకు ఆ లాభం రాకుండా డిస్ట్రిబ్యూటర్లు చేశారని ఆయన వాదేమో!

నాగేశ్వరరావు అన్నపూర్ణా ఫిలింస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీని స్థాపించినది మొదలు, ఆయన పాతడిస్ట్రిబ్యూటర్స్‌గో అభిప్రాయభేదాలు వచ్చాయేమోనని పిస్తుంది! వ్యాపారంలో ఇలాంటివాటికి తావులేదు. ఎవరివ్యాపారం వారు చేసుకుంటూ ఉంటారు

మేము—మీరు

(2 వపేజీ తరువా)

నాడు; అష్టదిగ్గజాలను వశపరచుకున్నాడు అతనికి ఓటమి వాలి, కార్తవీర్యార్జునుల వల్లనే జరిగింది. రాముడు సైతం రావణున్ని యుద్ధభూమిలో చూచి ఆశ్చర్యపోతాడు'.

అధ్యాత్మరామాయణం రావణుడి పది తలలను పది ఇంద్రియాలకు ప్రతీకలుగా వర్తిస్తుంది. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు – వాటిని జయించడానికి ప్రయత్నించినా, అవి మళ్ళీ రావణునితలలాగనే ఉద్భవిస్తాయి మనిషి వాటికి దాసిన. సీతను జీవాత్మగా, రాముని పరమాత్మగా వర్ణించి, ఈ జీవాత్మ పరమాత్మల, ఇంద్రియాలు జయింపబడ్డప్పుడే ఏకమవుతాయంటుంది అధ్యాత్మ రామాయణం.

రావణుడు బ్రాహ్మణుడు. ద్రవిడ కజగం అభిప్రాయం ప్రకారం బ్రాహ్మణులందరూ ఆర్యులే! కాబట్టి రామ - రావణ లీలాసంవాదం ఆర్య ద్రావిడ వివాదం కాదని, ప్రాంతీయ విద్వేషాలే కారణమని స్పష్టం. ఈ దృష్టితో దేశ ఐక్యతను భంగ పరచడంకంటే, ఇరువురూ సమదృష్టి ప్రదర్శించడం అవసరం.

ముదుగుళ్ల — వి వి రఘురామమూర్తి

★★★

ఆర్యావర్తమున కారాధ్యదైవం, సర్వ మానవజాతికి ఆదర్శప్రాయుడు అయిన శ్రీరాముణ్ణి దుష్టునిగా చిత్రించి, చిత్రపటాలను ద్రవిడకజగంవారు తగులబెట్టడం జుగుప్సాకరం.

దేవదానవవైరం ఆర్యద్రావిడసంగ్రామమని; తెల్లవారు, అగ్రకులాలవారు ఆర్యులని; నల్లవారు, శూద్రులైనవారు ద్రావిడులని కొందరు పాశ్చాత్యులు చిత్రించారు. శ్రీరాముడు కిష్కింధకువెళ్ళి వాలిని వధించడం, లంకకుపోయి రావణుని సంహరించడం, ఆయాప్రాంతాల్లోవుండే ఆదిమ నివాసులు ద్రావిడులని, వారిపై ఆర్యులు దండయాత్ర చేశారని కొందరు చరిత్రకారులు వ్రాశారు. రాముడు వాలిని, రావణుని జయించి, ఆయా ప్రాంతాలను వారి సోదరులకు పట్టంగట్టాడేకాని, తనరాజ్యంలో కలపుకోలేదు. మరి ఇది దండయాత్ర ఎట్లవుతుంది?

అదీగాక రావణుడు జన్మతః బ్రాహ్మణుడు; ఇక ద్రావిడెట్లవుతాడు? ద్రవిడుల్లో వర్ణాశ్రమ ధర్మాలున్నట్లు ఏచరిత్రకారుడూ పేర్కొనలేదు. డి. కె. వారు బ్రాహ్మణ ద్వేషులకదా! మరి రావణుడిపట్ల ఎందుకో ఈ భక్తి?

అసలు ఆర్య, ద్రావిడ శబ్దాలు జాతి నామాలే కావు. ఆర్యశబ్దం ఆదర్శవ్యక్తి మారుపేరు; కనుక పూజార్థకం. ద్రావిడ శబ్దం దేశార్థకం.

ఆంధ్రదేశంలో పుణాసు ద్రావిడులనే బ్రాహ్మణులున్నారు. వాళ్ళకా పేరెట్లా వచ్చింది? ద్రవిడ దేశంనుండి ఒక బ్రాహ్మణశాఖ కొంతకాలం పుణాసులో నివసించి, పిదప తదితర ప్రాంతాలకు వలస వెళ్ళింది గనుక, ఆ పేరు వచ్చింది.

ఇక మొహంజోదారో—హరప్పా నాగరికతలను ద్రావిడ నాగరికత అనడం పరిహాసాస్పదం. ఆర్యులు ఒక జాతివారు కారనడంతోనే, ఆర్యుల దండయాత్రనడం కాని, ఆర్య ద్రావిడ వైరం అనడంకాని అర్థంలేనివి.

— డి. సి. సిద్దేశ్వరుడు

అనుమనముద్రిందంపేట

విడవలూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా విడవలూరు గ్రామపంచాయతిలో ఈక్రిందిపనులు చేయుటకు సీలువేసిన టెండర్లు 24-2-75 తేది సోమవారం ఉదయం 11 గంటలవరకు కార్యనిర్వాహణాధికారిచేతగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని గ్రామపంచాయతి కార్యాలయములో తీసుకొనబడి హాజరయిన టెండరుదార్లయెదుట అదేరోజు 11-30 గంటలకు పరిశీలించబడును. ప్రతిటెండరుదారు ప్రతిఅయిటముయొక్క ఎస్టిమేటు మొత్తమునకు 5% ధరావతు చెల్లించిన రశీదును టెండరుతోటి జతపర్చి పనులకు నిర్ధారణ పర్‌సెంట్‌ను తెలియపర్చుతూ వంపుకొనవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయుకాలంలో తెలిసికొనవచ్చును.

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు
1	మాదిగపల్లిలో కప్పుతోకూడిన అరుగుకట్టుట	5,000-/
2	మన్నాదరావుపేటలో కప్పుతోకూడిన అరుగుకట్టుట	5,000-/
3	మాలపల్లిలో కప్పుతోకూడిన అరుగురిపేరుచేయుట	2,000-/
4	ఉత్తర హరిజనవాడలోని అరుగుకు కప్పువేయుట మరియు రిపేరు	2,400/-
5	మునలారెడ్డిగుంటలో అరుగుకట్టుట, కప్పువేయుట	5,000/-
6	వెలగాలమ్మగుంటవద్ద అరుగుకట్టుట మరియు కప్పువేయుట.	5,000/-

వై. నాపూరయ్య,
కార్యనిర్వాహణ అధికారి.

15-2-75.

టెండర్లు కోరడమైనది

పాదలూరు పంచాయతీసమితిలోని ధ్యాత్రిమసుకార్యక్రమము క్రింద పరచబడుగాను యీక్రింద సమోదబడిన అల్యూమినియం, వస్తుసమూహ సరఫరాకుగాను సీల్డు టెండర్లు కోరడమైనది. సీలువేసిన కవర్లలో పాదలూరు పంచాయతీసమితి బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు—తేది 27-2-75 మధ్యాహ్నము 1 గం॥లోగా పోస్టుద్వారాగాని లేక స్వయముగాని పంపవచ్చును. అట్టివారు టెండర్లు నిరాకరించబడును కవరుపై అల్యూమినియం పాత్రలకు టెండర్లు అని స్పష్టముగా వ్రాయవలెను. సదరు టెండర్లను అదేరోజు సాయంకాలము 4-30 గం॥లకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగాని లేదా వారి అధికారముపొందినవారిచేగాని తెరవబడును. ఆర్డరుఇచ్చిన వారము రోజులలోగా సామగ్రి సరఫరా జరుగవలెను.

వ. నెం.	సామగ్రి వివరములు	కావలసినమొత్తం
1.	అల్యూమినియం భోజనముచేయు ప్లేటు (చిన్న సైజు)	1000
2.	సీసు త్రాగగ్లాసులు	1000

షరా :- 1. టెండర్లు అంగీకరించుటకును, లేదా నిరాకరించుటకును యీక్రింద చేవ్రాలు చేసినవారికి అధికారముకలదు.
2. సామగ్రి పూర్తిసరఫరా జరిగిన పిమ్మట మొత్తముసొమ్ము చెల్లించబడును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, పాదలకూరు

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతి

ప్రకటన

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతివారు యీక్రింది కనుపరచిన వేలములు గ్రామపంచాయితి కార్యాలయమువద్ద 4-3-75 తేది సాయంకాలము 3-00 గంటలనుండి బహిరంగముగా వేలములు జరుపబడును. సదరు వేలములలో పాల్గొనదలచినవారు ఆయాఐటములకు ఎదురుగా కనుపరచిన ధరావత్తులు చెల్లించి పాల్గొనవలెయును యితరవివరములు ఆఫీసుపనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	ధరావత్తు
1	1975-76 సంవత్సరమునకు కూరగాయల మత్స్య మాంసముల మార్కెట్టులో రుసుము వసూలుచేసు కొను హక్కు	200-00
2	1975-76 సంవత్సరమునకు బస్సుస్టాండులో రుసుము వసూలుచేసుకొనుటకు హక్కు	100-00
3	1975-76 సంవత్సరమునకు పంచాయితి మార్కెట్టు వద్ద రూములు 1 నుండి 5 వరకుగలవి లీజుకు వేలములు	50-00

పి. రాధాకృష్ణమూర్తి
కార్యనిర్వాహణాధికారి


కోట గ్రామపంచాయతి

వేలము ప్రకటన

కోట గ్రామపంచాయతి కార్యాలయముయొక్క ఆవరణమునందు 26-2-75 తేది మధ్యాహ్నము 3 గంటలనుండి ఈక్రిందివాటిని బహిరంగముగా వేలమువేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు వేలము వివరమునకు యెదురుగా చూపబడిన ధరావతు సైకమును చెల్లించి పాటలో పాల్గొనవలెయును మిగతవివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వేలము వివరము	ధరావతుమొత్తం
1	1975-76 సం॥ నందు పంచాయతి బస్సుస్టాండు రుసుములు వసూలుచేయుహక్కు	50-00
2	1975-76 సం॥నందు పంచాయితీ జీవవధశాల యందు రుసుములు వసూలుచేయు హక్కు	25-00
3	పంచాయతి జలాశయములయందు చేపలు పట్టుకొను హక్కు	25-00
4	పంచాయతీ ఎరువుదిబ్బలు	25-00
5	పంచాయతీ పాత న్యూసుపేపర్లు	5-00

సయ్యద్ అహమ్మద్‌హుసేన్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



జంటనగరాలు రాష్ట్రానికి ఖ్యాతి-
కవల థియేటర్లు సింహపురికి శోభ!

మీరు చిరకాలంగా ఎదురుచూస్తున్న అపూర్వ చిత్ర ప్రదర్శనశాలలు

రాధా - మాధవ్

28-2-75 తేది ఉ. 7 గం. లకు ప్రారంభం!



ఉదయం చిత్రం: శ్రీ వెంకటేశ్వరమహాత్మ్యం

మ్యాటినీనుండి

అభిమానవతి

శ్రీ ఫిలిం రిలీజ్.

Edited Printed and Published by N Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street, Nellore A P.